అక్షర గళం దినపత్రికకు విలేకరులు,
డీ న్యూస్ చానల్‌కూ రిపోర్టర్లు కావలెను

తెలంగాణలోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గాలకు ఇంచార్జులు, మండలాల వారిగా విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు ఈ కింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

ఫోన్ : 9908293393

కావాల్సిన కేంద్రాలు

రంగారెడ్డి జిల్లా
షాద్ నగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కొత్తూరు, కందుకూరు, హాయత్ నగర్, శంషాబాద్, చేవెళ్ల, శంకర్ పల్లి, మోహినాబాద్, షాబాద్, కొందుర్గు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మాల్, మంచాల, తుర్కయంజాల్, ఆదిభట్ల, బాలాపూర్

వికారాబాద్ జిల్లా
వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్

నాగర్ కర్నూల్ జిల్లా
కల్వకుర్తి, వంగూరు, ఉర్కొండ, మిడ్జిల్, చారకొండ, అచ్చంపేట, నాగర్ కర్నూల్, కొల్లాపూర్

9908293393





తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

సోమవారం, నవంబర్ 11, 2024

హైదరాబాద్ రంగారెడ్డి - మేడ్చల్

పేజీలు 4


# సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించండి

::: ఎన్యూమరేటర్లు జాగ్రత్తగా ప్రోఫార్మాలను నింపాలి

::: మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పాట్రు



**మేడ్చల్ జిల్లా బ్యూరో,అక్షరగళం:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యులు సర్వే నిర్వహిస్తున్న అధికారులకు సహకరించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు కోరారు ఆదివారం నిజాంపేట్ బాచుపల్లి లో నిర్వహిస్తున్న సర్వేను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లకు నిర్దేశిత ప్రొఫార్మాల నమోదు లను కోడింగ్ ను అత్యంత జాగరుకతతో నింపాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలలో ప్రత్యేకించి కోడింగ్ ను సూపర్ వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని జల్లా కలెక్టర్ గౌతం పొట్రు అన్నారు. ఇంటింటి సమగ్ర సర్వేలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను

(మిగతా 2వ పేజీలో)



# అన్నదాతల పడిగాపులు

ధాన్యం కొనుగోలు చేపట్టక వెతలు.. దళారులను ఆశ్రయిస్తున్న దుస్థితి

**ఆమనగల్లు, నవంబర్ 10 (అక్షరగళం)**

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. సుమారు 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు దళారులను ఆశ్రయించి వచ్చిన ధరకు విక్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు మొదలెట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వానాకాలంలో వరిపంట ఆమనగల్లు మండలంలో 5,456 ఎకరాలు,

(మిగతా 2వ పేజీలో)



## గన్నీ బ్యాగులు రాలేదు

కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగుల సరఫరా లేక, వద్ద సరఫరా మిల్లులను గుర్తించక కాంటా ఆలస్యం అవుతోంది. మా పరిధి మూడు కేంద్రాలకు 60వేల బ్యాగుల ఇండెంట్ పెడితే ఒక్క బస్తా రాలేదు. త్వరలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తాం.

- గంప వెంకటేశ్, ప్యాక్స్ చైర్మన్, ఆమనగల్లు.



3

## కారు బోల్తా పడి ఇద్దరు యువకులు మృతి



4

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి లక్ష్మీనారాయణ చేసిన కృషి అభినందనీయం: డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

## ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డికి ఘన స్వాగతం



3

# నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

### రాజ్యాంగ ఫలాలు అందరికి అందేలా చూడడమే ఆయనకు మనమిచ్చే ఏకైక నివాళి

### కౌన్సిలర్ నాగయపల్లి సుజాత శ్రీనివాస్





కీసర,నవంబర్ 10,(అక్షరగళం) : నవభారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా నిలిచారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా చూడటమే మనము అయనకిచ్చే ఘన నివాళి కౌన్సిలర్ నాగయపల్లి సుజాత శ్రీనివాస్ అన్నారు.కీసర మండలం పరిధిలోని కీసర చౌరస్తా లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతీ ఆదివారం అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం 146వ అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దమ్మాయిగూడ మున్సిపల్ 2వ వార్డ్ కౌన్సిలర్ నాగయపల్లి సుజాత శ్రీనివాస్ పాల్గొనీ, జ్ఞాన మాల సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ... నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అన్ని కూడా ఆయన రాసిన రాజ్యంగం నుండి అందిఁచిన ఫలాలేనని అన్నారు.ఆకలి,అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహెూ రాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారని అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు అందరం కలిసి తీసుకువెళ్దామని అంబేద్కర్ గారిని ప్రపంచంలోనే మహెూన్నతమైన వ్యక్తిగా పేర్కొంటున్నారని తెలిపారు.ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్,ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో చినింగని ఆనంద్ రావు,కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్, పారుణంది వేణుగోపాల్, కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్,సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ కుమార్, కట్ట శంకరయ్య,కంచేమిది సంతోష్,కీసర గ్రామ మాజీ వార్డు సభ్యులు శీలం మల్లెష్,కీసర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్,రిపోర్టర్ కర్రె గణేష్,రామరం రమేష్ దమ్మాయిగూడ బీఎస్పీ అధ్యక్షుడు సిరూపంగి యాదగిరి,పులే అంబేద్కర్ ఆలోచన కమిటీ అధ్యక్షుడు గంధమలా నరసింహ,18వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ధనరాజ్,2వ వార్డు అధ్యక్షుడు ఏ.కన్నయ్య,మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్,పండుగ రాజలింగం,రిపోర్టర్ తుడుం బలకృష్ణ ప్రవీణ్,దయానంద్,మహేష్ కుమార్,సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించండి









కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవిధంగా ప్రొఫార్మాలను నింపుతున్నారని ఎన్యుమరేటర్లు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రొఫార్మాలలో నిర్దేశించిన చోట పుస్తకంలో ఇచ్చిన విధంగా కోడింగ్ లను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ప్రొఫార్మాలను పూరించాలని ఎన్యుమరేటర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట కార్పొరేటర్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ షాబిర్ అలీ ఎమ్మార్వో పూల్ సింగ్ నోడల్ ఆఫీసర్ ఇందిరా సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల పడిగాపులు

తలకొండపల్లి 10,784, కడ్తాల్ 7,785, మాడుగుల 1,704 చొప్పున వరి వేశారని అధికారులు పేర్కొంటున్నారు. 9.15 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఆమనగల్లు పరిధిలో ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. 11 సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయించినా ఒక్కటీ ప్రారంభించలేదు. దీంతో రైతులు వడ్లను వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్ రూ.2,330 సన్నాలకు రూ.500బోనస్ ప్రకటించింది. కాగా దళారులు దొడ్డు వడ్లు రూ.1850, సన్నాలు రూ.2,100 పెడుతున్నారు. ఇదిలా ఉంటే ఆమనగల్లు మార్కెట్ యార్డ్ లో పందుల బెడద ఎక్కువైందని, వడ్ల కుప్పలను పందులు ధ్వంసం చేస్తున్నాయని. ధాన్యానికి రక్షణలేదని రైతులు వాపోతున్నారు.



## మృతుని కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ నవంబర్ 10 (అక్షరగళం) :** వెల్దండ మండలానికి చెందిన కాలే వెంకటయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కొయ్యల పుల్లయ్య తిరుపతి రెడ్డి గుద్దేటి కిష్టాలు గంగ పోగు సాయిబాబా గడుసు పెంటయ్య దాసరి మహేష్ గంగ పోగు అంజనేయులు గుద్దేటి అశోక్ పుట్ట శివ ఎండి సమీర్ మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి 22 వేల రూపాయలు ఆర్థిక సహాయం మాదిగ యువసేన నాయకులు అందజేత

**వెల్దండ నవంబర్ 10(అక్షర గళం):** వెల్దండ మండలానికి చెందిన కాలే వెంకటయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న మాదిగ యువసేన నాయకులు మృతుని కుటుంబానికి పరామర్శించి అనంతరం మృతుదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులకు మాదిగ యువసేన యువ నాయకులు చేయూత చేసిన 22వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు మాదిగ యువసేన నాయకులు మృతుని కుటుంబాన్ని అన్ని రకాలగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ గుద్దేటి ప్రభాకర్ గుద్దేటి రామస్వామి గుద్దేటి చిన్న అంజయ్య జనార్ధన్ మంగళగిరి సత్యం గుద్దేటి కిష్టాలు జోగు రవికుమార్ ఈదులపల్లి అనిల్ కుమార్ దాసరి మహేష్ గంగ పోగు సాయిబాబు ఈదులపల్లి జగన్ గుద్దేటి ఈశ్వర్ కుమార్ గుద్దేటి శ్రీశైలం దాసరి లింగమయ్య అర్జున్ నక్కరికంటి శేఖర్ గంగపోగు ఆంజనేయులు ఈదులపల్లి రాజు గంగ పోగు ప్రశాంత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు




## తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలి: మాధవరం రంగారావు

**కూకట్‌పల్లి ,అక్షరగళం:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీలో బండారు హాస్పిటల్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ నీ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు . ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజుల్లో గుండె పోటుకు చాలామంది గురికావడం పెద్దవాళ్ళకే కాకుండా తక్కువ వయస్సు ఉన్న వాళ్ళకి కూడా గుండెకు సంబంధించిన వ్యాధులు రావడం జరుగుతుందని ఈ బండారు హాస్పిటల్ వారు ఇక్కడ గుండెకు సంబంధించిన డాక్టర్ అయ్యుండడం మరియు ఇక్కడ ప్రారంభించినందుకు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కమర్షియల్ కాకుండా పేషెంట్స్ కి వీలైనంత తక్కువ చార్జీలతో ట్రీట్మెంట్ చేసే విధంగా ఉండాలని కోరారు.

## సర్వే అధికారులకు సహకరించండి: జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**యాచారం, అక్షరగళం :-** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే అధికారులకు యజమానులు కుటుంబ వివరాలు అందించి సహకరించాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఇబ్రహీం పట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటింటి సర్వే కొరకు మీ ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లకు నిర్భయంగా వివరాలు చెప్పాచన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కొరకు నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.




## కారు బోల్తా పడి ఇద్దరు యువకులు మృతి

**యాచారం, అక్షరగళం :-** కారు బోల్తా కొట్టి ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి చెందిన ఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ లిక్కి కృష్ణంరాజు తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం తెల్లవారుజామున పహాడిషరీఫ్ ప్రాంతానికి చెందిన నయాబ్, ఇంతియాజ్ స్నేహితులతో కలసి శ్రీశైలం డ్యాం సందర్శనకు వెళుతుండగా హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై ముచ్చర్ల గేటు సమీపంలోని కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందాగా మరో ఐదుగురు యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డికి ఘన స్వాగతం






**వెల్దండ నవంబర్ 10 (అక్షరగళం) :** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి లండన్ విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వస్తుండగా ఆదివారం శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ ఫోర్ట్ కు కాంగ్రెస్ నాయకులు చేరుకొని ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి గారికి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి గారికి శాలువలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిమ్ముల తిరుపతి రెడ్డి మైనార్టీ నాయకులు ఎండి రషీద్ మారేపల్లి శ్రీను రాజశేఖర్ నిజాం మట్ట భరత్ గౌడ్ అప్రోజూ తదితరులు ఉన్నారు

# ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్‌గా అడ్వకేట్ శర్మగారి నియామకం



**కల్వకుర్తి నవంబర్ 10(అక్షరగళం) :** కల్వకుర్తి పట్టణంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహం నిర్మాణ కమిటీ కన్వీనర్ అడ్వకేట్ శర్మ గారు ఏకగ్రీవంగా నియమితులైయారు. తెలంగాణ ఉద్యమ కెరట నింగిలోని తార తెలంగాణ పోరాటంలో అలుపెరగని పోరాటాయోధుడి గుర్తింపు పొందిన ధ్రువతార తరతరాలుగా బానిస సంకెలతో బ్రతుకుతున్న తెలంగాణ ని తన ఆట పాటలతో తెలంగాణ ప్రజానికాని చైతన్య పరిచి తెలంగాణ ఉద్యమం వైపు నడిపించిన విప్లవవాొద్యాముడ్ తన జీవితానంత ఉద్యమం వైపు నడిపించిన్న ఉద్యమ ఆణిముత్యం భారతదేశంలో అతని పాటలు ప్రజల పాటగా, ప్రజల పక్షం నిలబడి తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం పాటలు పాడిన వ్యక్తి ఉద్యమాల పోరాట యోధుడు మన నుండి దూరమైనవారి పాట మాత్రం తెలంగాణ ప్రజల గుండెలో దశబ్దాలపాటుగా నిలబడి పోతుంది వారి ఆశాయాలు ఆలోచనలు బావితరాల ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ఈ తరం పై ఉంది.మన కల్వకుర్తి ప్రాంతంగద్దరన్న పాటతో చైతన్యవంతమైన వాళ్ళం మన కల్వకుర్తి పట్టణం ఆయనకీ ఎంతో రుణపడిఉంది గద్దర్ విగ్రహ నిర్మాణం ఏర్పాటు చేసుకోవడం కోసం ఇవాళ కల్వకుర్తి లక్ష్మణ శర్మ గారి ఇంటి వద్ద కమిటీ సభ్యులు సామాలోచనతో విగ్రహ నిర్మాణం ఏర్పాటు చేసుకుందామని కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ సదానంద గౌడు , జంగయ్య ,ళాకారుడు బొజ్జన్న. జక్క.గోపాల్ , బిక్షపతి, నర్సింహులు. సంజీవ్,శేఖర్. జగన్. శ్రీకాంత్ ,మిడ్జిల్ శంకర్. రజిత. బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు గోపాల్ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు శేఖర్ తదితర ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నారాయణరెడ్డికి ఘనస్వాగతం




**ఆమనగల్లు, నవంబర్ 10 (అక్షర గళం) :** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లండన్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ చేరుకోగా కెఎన్ఆర్ యువసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఘనస్వాగతం పలికారు. ఈ నెల 4వ తేదీన ఆయన విదేశీ పర్యటన ప్రారంభమైంది. ఎమ్మెల్యే నారాయణరెడ్డి 6రోజుల పాటు లండన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ఎయిర్ పోర్ట్ వెళ్ళి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగన్, రమేష్, శివ ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ముదిరాజ్



**కడ్తాల్, నవంబర్ 10 (అక్షరగళం) :** అవినీతి, కుంభకోణాలతో ప్రజల తిరస్కరణ కు గురై అధికారం కోల్పోయిన మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమిత మై పగటి కలలు కంటున్నారని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ముదిరాజ్ , డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్ లు అన్నారు. తెలంగాణలో బీ ఆర్ఎస్ కు మళ్ళీ అధికారం కళ అని వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ, శ్రీనివాస్ రెడ్డి , బీచ్యా నాయక్ లు మాట్లాడుతూ నాలుగు నెలలుగా ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఅర్ కు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకుంటున్న సహసోపేత నిర్ణయాలు ఎలా కనబడతాయని అన్నారు. రాష్ట్రంలో మళ్ళీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో మరో 10 ఏళ్లకాలం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని నరసింహ, శ్రీనివాస్ రెడ్డి , బీ చ్యా నాయకులు ఉద్ఘాటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో దారి తప్పిన ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెడు తుంది అన్నారు. రాష్ట్రంలో ప్రజ్ఞా రంజాక పాలన చూసి జీర్ణించుకోలేని బీ ఆర్ఎస్ నాయకులు ప్రతిదీ రాజకీయం చేస్తూ ప్రగతి నిరోధకంగా మారారని వారు మండిపడ్డారు. ప్రజలు తిరస్కరించిన బీఆర్ఎస్ నేతల్లో ఇంకా మార్పు రాలేదని వారు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు జాంగిర్ బాబా, కృష్ణ, వెంకన్న, బాలరాజు తదితరు ఉన్నారు.

---

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి లక్ష్మీనారాయణ చేసిన కృషి అభినందనీయం: డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

**ఆమనగల్లు, నవంబర్ 10 (అక్షర గళం) :** ఆర్యవైశ్యుల అభివృద్ధికి, హక్కుల సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ అమరావతి లక్ష్మీనారాయణ చేసిన కృషి అభినందనీయమని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా కొనియాడారు. ఆదివారం హైదరాబాదులోని కర్మన్ ఘాట్ లో లక్ష్మీనారాయణ 62వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సత్కరించి కేక్ కట్ చేశారు. లక్ష్మీనారాయణకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గంప వెంకటేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాక ఆర్యవైశ్యుల వాటా, హక్కుల కోసం ఆయన చూపిన తెగువ అభినందనీయమన్నారు. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన కలిసిమెలిసి అన్నదమ్ముల వలే జీవించాలని కోరుతూ ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రజలతో మమేకమై రాష్ట్రాల అభివృద్ధికి ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు గణేష్ గుప్తా, అర్థం లక్ష్మయ్య గుప్తా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ గుప్తా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా, ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్తా, పద్మ నారాయణ గుప్తా పాల్గొన్నారు.

---

# కమీషన్ల కోసం రైతుల బలి

శంకరపట్నం/భీమదేవరపల్లి, నవంబరు 10 : బ్రోకర్ల నుంచి కమీషన్లు దండుకునేందుకు రైతుల ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం బలి చేస్తోందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. బోనస్ పైసలివ్వకుండా తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తోందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలను నేటికీ పూర్తిగా ప్రారంభించకపోవడం దారుణమన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంజయ్ ఆదివారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రం వడ్లకు క్వింటాకు రూ.2,300కు పైగా చెలిస్తోందని.. దీనికి రూ.500 బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారు. ఈ సీజన్‌లో 50 లక్షల టన్నుల సన్న వడ్లకు రూ.500 చొప్పున రూ.2,500 కోట్ల బోనస్ చెల్లిస్తామని ప్రగల్భాలు పలికిందన్నారు. ఇప్పటి వరకు రైతులకు నయా పైసా బోనస్ ఇవ్వలేదని మండిపడ్డారు. బోనస్ సంగతి దేవుడెరుగు..? కొనుగోళ్లు లేక విసిగిపోయిన రైతన్నలు ఇప్పటికే 20 లక్షల టన్నుల వడ్లను మిల్లర్లకు అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాత కాంగ్రెస్ సర్కారు విజయోత్సవాలు జరుపుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.



### రాకేశ్‌కు వైద్య ఖర్చులు అందిస్తా..

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లికి చెందిన వికలాంగ విద్యార్థి గూళ్ల రాకేశ్ వైద్యానికి అయ్యే ఖర్చులను భరిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆదివారం రంగయ్యపల్లిలో రాకేశ్‌ను కలిసి మాట్లాడారు. అతడికి త్రిచక్ర వాహనాన్ని అందిస్తానని చెప్పారు. అలాగే గ్రామంలో ఇటీవల పిడుగుపడి పెద్ద మొత్తంలో ఆస్తిం నష్టం జరిగిన ఓ కుటుంబాన్ని సంజయ్ పరామర్శించారు.

---



# విదేశీ పర్యటన అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**కల్వకుర్తి నవంబర్ 10(అక్షరగళం) :** రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అభివృద్ధి కార్యక్రమాలపనులను పరిశీలించేందుకు లండన్ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారికి వెల్దండ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ & మాజీ జెడ్పిటిసి తనయుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్.. ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారికి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు... ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి పూలమాలలు శాలువాలతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. నాయకులు తిరుపతి రెడ్డి,, రషీద్ ,మారేపల్లి శ్రీను, రాజశేఖర్,నిజాం, భరత్ గౌడ్, అప్రోజూ తదితరులు పాల్గొన్నారు.

---



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎగిరిశెట్టి సత్యం

**ఆమనగల్లు, నవంబర్ 10 (అక్షరగళం) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువనాయకులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఆదివారం తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని భగవంతుడిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. జి. వెంకటేష్, అడ్వకేట్ మహేష్ గౌడ్, రాజు ఉన్నారు.

---



# సర్వే వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలి: మున్సిపల్ కమిషనర్ వసంత

**ఆమనగల్లు, నవంబర్ 10 (అక్షర గళం) :** సర్వే వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులలో సమగ్ర కుటుంబ సర్వే తీరుని ఆమె పరిశీలించారు. అనంతరం ఎన్యూమరేటర్లకు, పర్యవేక్షణ చేస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా చేయాలన్నారు. ప్రజలు కూడా సిబ్బంది అడిగే వివరాలు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్స్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.